## పర్యావరణ పరిరక్షణే కాదు

# ఉపాధి కూడా...



## మార్కెట్‌లో రంగురంగుల పేపర్ బ్యాగ్‌ల హవా




**పర్యావరణంపై ఇపుడిపుడే ప్రజల్లో ఆవగాహన వస్తోంది. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వల్ల కలిగే అనర్థాలను గుర్తించిన ప్రభుత్వం 2006లోనే వాటిని నిషేధించింది. అయినా వాటి వాడకం, తయారీ అగలేదు. ఇటీవల నగర పాలక సంస్థ కూడా వాటిని నిషేధించింది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నేటి మానవాళికి కలిగించే అనర్థాన్ని గురించి కొగంటి యామిని అనే మహిళ తెలుసుకుంది. ఎక్కువ మంది వాడే క్యారీ బ్యాగులపై ఆమె దృష్టి పడింది. క్యారీ బ్యాగుల స్థానంలో పర్యావరణానికి హాని చేయని కాగితంతో సంచులు తయారు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అనుకుందే తడువుగా ఆచరణలో పెట్టింది.తాను ఉపాధి పొందుతూ మరికొంతమందికి జీవనోపాధి కల్పిస్తోంది. వివరాలు ఇలా..**

(ఆన్‌లైన్, ఆటోనగర్)

పలుచగా ఉండి ఎక్కువ బరువును మోయగలగడం ప్లాస్టిక్ చేస్తుంది. దానికి ధీటుగా బ్రౌన్ కలర్‌లో ఉండే క్రాఫ్ట్ పేపర్‌తో బ్యాగులను తయారు చేశారు కోగంటి యామిని. దీనికి కొంచెం కళాత్మకత జోడించింది. జగీసా పేపర్ బ్యాగ్ పేరుతో ఒక చిన్న పాటి కంపెనీని స్థాపించి తనతో పాటు మరికొంత మంది మహిళలకు ఉపాధి చూపుతోంది. ఇపుడు హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా ఈమె తయారు చేసిన పేపరు బ్యాగులే దర్శనం ఇస్తున్నాయి. ధరలు కూడా అందుబాటులోనే ఉంటున్నాయి.

### వివాహాది శుభకార్యాలకు ప్రత్యేకం

వివాహాలు, పుట్టినరోజులు, ఎంగేజ్‌మెంట్ ఇలా ఎటువంటి శుభకార్యం అయినా ఈ కాగితం బ్యాగులదే హవా. ఆకర్షణీయమైన పలు రకాల డిజైన్‌లు, చేతి వర్కు ఉన్న కాగితాలతో తయారు చేసిన కాగితం సంచులు ఇపుడు హాట్ కేకుల్లా అమ్ముడు పోతున్నాయి.

### ఎక్కడో చదివా...

కోగంటి యామిని, జగీసా పేపర్ బ్యాగ్స్

2006లో ప్లాస్టిక్ నిషేధంపై అప్పటి ప్రభుత్వం జివో ఇచ్చింది. అదే సమయంలో ప్లాస్టిక్ మానవాళికి చేస్తున్న హాని గురించి చదివినట్లు గుర్తు. దీనితో కాగితం సంచులు తయారీలోకి దిగాను. మార్కెట్ నుంచి ప్రోత్సాహం బాగానే వస్తోంది.

